THE HINDU
Hyderabad
Tuesday, July 8, 2025
HYDERABAD



TGCHE chairman V. Balakista Reddy and other officials releasing the ICET results in Hyderabad on Monday.

# Vijayawada student tops Telangana-ICET with 179.9 marks; 90.83% clear exam

**The Hindu Bureau**
HYDERABAD

The results of the Telangana Integrated Common Entrance Test (TG ICET-2025) were released in Hyderabad on Monday, with 90.83% of candidates clearing the exam.

Out of the 71,746 candidates who registered for the test that was held on June 8 and 9 across Telangana, only 64,938 appeared. Among them, 58,985 have qualified. The ICET is held for admission into MBA and MCA programmes for the academic year 2025-26.

**Rank-holders**

The topper of the entrace test this year is Arla Kranthi Kumar from Vijayawada who scored 179.928566 marks while Vangawar Saikrishna from Kamareddy stood second with 155.171621 marks.

Kotagiri Koushik from Mahabubabad (third), TVS Krishna Vardhan from Hyderabad (fourth) and Ette Vaishnavi from Jagityal (fifth) were the top five rankers. C Manikanth Reddy (sixth), Pujari Indrasena (seventh), V Srinivas Goud (eighth), Simakurthi Shiva Jyothsna (ninth) and T Arun Kumar (10th) were the other rankers.

**More girls appeared for Telangana Integrated Common Entrance Test this year and registered 1% higher pass percentage than boys**

**Girls outshine boys**

Among the qualified candidates, male candidates are 27,998 while female candidates are 30,986 and one transgender candidate.

More girls appeared for the test this year and they registered 1% higher pass percentage than boys.

The rank cards may be downloaded from the website: 'https://icet.tgche.ac.in/'. The minimum qualifying marks for ranking in TG-ICET (other than SC/ST candidates) is 25% of aggregate marks.

However, there are no minimum qualifying marks for the candidates belonging to the category of Scheduled Castes (SC) and Scheduled Tribes (ST).

ఈనాడు మంగళవారం జులై 8, 2025

# ఐసెట్‌లో అమ్మాయిలదే హవా

- మొత్తం 58,985 మంది ఉత్తీర్ణత
- వారిలో అమ్మాయిలు 30,986 మంది
- ఈసారి ఆగస్టులోనే కౌన్సెలింగ్...

ఈనాడు, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్‌లో అమ్మాయిలదే పైచేయి. పరీక్ష రాసిన వారి సంఖ్యతో పాటు.. ఉత్తీర్ణులపరంగానూ వారిదే అగ్రస్థానం. మొత్తం 58,985 మంది ఉత్తీర్ణులుకాగా... వారిలో అమ్మాయిలు 30,986 మంది (52.53 శాతం) ఉన్నారు. టాప్ ర్యాంకుల్లో అబ్బాయిలు సత్తాచాటారు. తొలి 10లో ఎనిమిదింటిని కైవసం చేసుకున్నారు. ఏపీలోని విజయవాడకు చెందిన ఆర్ల క్రాంతికుమార్ ప్రథమ ర్యాంకు సాధించాడు. ఏడో ర్యాంకును కూడా ఏపీ విద్యార్థి సొంతం చేసుకున్నాడు. ఏపీ విద్యార్థులు ర్యాంకులు సాధించినప్పటికీ.. వారికి కన్వీనర్ కోటాలో ప్రవేశాలకు అర్హత లేని విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి, ఐసెట్ ఛైర్మన్ అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ అలువాల రవి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ తొలిసారిగా నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఐసెట్‌ను నిర్వహించిందన్నారు. గతేడాది సెప్టెంబరులో కౌన్సెలింగ్ జరిగిందని, ఈసారి ఆగస్టులోనే నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఐసెట్ కో కన్వీనర్ రమేశ్, ఎంజీయూ ఆచార్యురాలు బి.సరిత తదితరులు పాల్గొన్నారు.



ఐసెట్ ఫలితాల సీడీని ఆవిష్కరిస్తున్న పురుషోత్తం, బాలకిష్టారెడ్డి, అల్తాఫ్ హుస్సేన్

### 62 ఏళ్ల వయసులో ఐసెట్ ర్యాంకు



62 ఏళ్ల వయసులో ఐసెట్ రాసి... 178వ ర్యాంకు సాధించి ఔరా! అనిపించారు ఆదిలాబాద్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన ఆర్.సూర్యనారాయణ. ఎల్ఐసీలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఆయన.. చదువుకు వయసు అడ్డంకి కాదని నిరూపించారు. మూడు నెలలు సన్నద్ధమై ఈ పరీక్ష రాసినట్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, ఆదిలాబాద్ కలెక్టరేట్

### తొలి 10 ర్యాంకర్లు

| ర్యాంకు | విద్యార్థి పేరు | సొంతూరు |
|---|---|---|
| 1 | ఆర్ల క్రాంతికుమార్ | విజయవాడ |
| 2 | వంగావర్ సాయికృష్ణ | కామారెడ్డి |
| 3 | కోటగిరి కౌశిక్ | పెద్దవంగర, మహబూబాబాద్ జిల్లా |
| 4 | టీవీఎస్ కృష్ణవర్ధన్ | నల్లకుంట, హైదరాబాద్ |
| 5 | ఇ.వైష్ణవి | కొండాపూర్, మేడిపల్లి, జగిత్యాల జిల్లా |
| 6 | చిడురుప్ప మణికాంత్‌రెడ్డి | హైదరాబాద్ |
| 7 | పూజారి ఇంద్రసేన | ధర్మవరం, శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా |
| 8 | వడ్డేపల్లి శ్రీనివాస్‌గౌడ్ | నల్గొండ |
| 9 | సీమకుర్తి శివజ్యోత్స్న | మల్కాజిగిరి, హైదరాబాద్ |
| 10 | టి.అరుణ్‌కుమార్ | రేమద్దుల, పంగల్, వనపర్తి జిల్లా |

| సామాజికవర్గాల వారీగా ఉత్తీర్ణులు | | విద్యార్హతల వారీగా | |
|---|---|---|---|
| సామాజిక వర్గం | పాసైన వారి సంఖ్య | విద్యార్హత | ఉత్తీర్ణులు |
| ఓసీ | 9,843 | బీటెక్ | 3,812 |
| ఎస్సీ | 10,014 | బీఫార్మసీ | 152 |
| ఎస్టీ | 2,994 | బీకాం | 30,580 |
| బీసీ-ఎ | 5,015 | బీఎస్సీ | 13,389 |
| బీసీ-బి | 13,106 | బీఏ | 2,245 |
| బీసీ-సి | 396 | బీబీఏ | 6,221 |
| బీసీ-డి | 12,102 | బీసీఏ | 2,232 |
| బీసీ-ఇ | 5,515 | ఇతర | 354 |

# వ్యవసాయ, వెటర్నరీ డిగ్రీ కోర్సులకే డిమాండ్

- డిప్లొమా కోర్సులకు ఆదరణ అంతంతే

ఈనాడు,హైదరాబాద్: వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సులకు డిమాండ్ పెరుగుతుండగా.. అవే శాఖల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు ఆదరణ అంతంతమాత్రంగా ఉంటోంది. వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో అగ్రి, ఆర్గానిక్ డిప్లొమా కోర్సులు(రెండేళ్లు), వ్యవసాయ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సు(మూడేళ్లు) నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 2018 నాటికి 12 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు, మరో ఆరు అనుబంధ పాలిటెక్నిక్‌లు.. వెటర్నరీ వర్సిటీ పరిధిలో నాలుగు పాలిటెక్నిక్‌లలో, ఉద్యాన వర్సిటీ పరిధిలోని మూడు పాలిటెక్నిక్‌లు ఏర్పడ్డాయి. పాలిసెట్ రాసిన వారికిచ్చిన ర్యాంకులతో వీటిలో సీట్లను భర్తీ చేస్తున్నారు.

### ఆ నియామకాల తర్వాత...

ప్రభుత్వం వ్యవసాయ, ఉద్యాన శాఖల్లో విస్తరణాధికారులు, పశువైద్యశాఖలో వెటర్నరీ అసిస్టెంట్ల పోస్టులు భర్తీ చేస్తారన్న ఆశతో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. 2018లో ఈ శాఖల పరిధిలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. తర్వాత భర్తీ కావనే భావన ఏర్పడింది. దీంతో సీట్లు మిగిలిపోతున్నాయి. 2019-20లో 790 సీట్లకు 741 భర్తీ అయ్యాయి. 2024-25లో 560 మంది మాత్రమే చేరారు. దీంతో వ్యవసాయ వర్సిటీ 3 పాలిటెక్నిక్ కళాశాలలను మిగిలిన వాటిల్లో విలీనం చేయడంతో వాటి సంఖ్య 15కి తగ్గింది. సిద్దిపేటలో ఒకే ప్రాంగణంలో ఐదు పాలిటెక్నిక్‌లున్నాయి. వరంగల్ పాలిటెక్నిక్‌లో 22 సీట్లకు గాను గత రెండేళ్లలో 12 మంది, ఆరుగురు మాత్రమే చేరారు. వ్యవసాయ, పశువైద్య పాలిటెక్నిక్‌లలో 40 మంది విద్యార్థులకు సగటున 20 మంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం వీటి విలీనం జరుగుతుండగా.. ముందు మూసివేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ వర్సిటీలో మంగళవారం నుంచి పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ జరగనుంది. కనీసం 40 మంది విద్యార్థుల ప్రవేశం ఉన్న పాలిటెక్నిక్‌లను మాత్రమే కొనసాగించాలని వర్సిటీ భావిస్తున్నట్లు సమాచారం.

### డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

వ్యవసాయ డిగ్రీ కోర్సుల్లో సీట్లకు రద్దీ పెరుగుతోంది. 2019లో 848 సీట్లు మొత్తం భర్తీ కాగా 2024లో 1,696 సీట్లు భర్తీ అయ్యాయి. 2025లో 1,747 సీట్లకు ఇప్పటికే 10,665 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 18 వరకు గడువు పొడిగించడంతో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వెటర్నరీ డిగ్రీలోనూ ఒక్కో సీటుకు 30 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# 64 డిగ్రీ కళాశాలల్లో 'జీరో' విద్యార్థులు

- కాకతీయ వర్సిటీ పరిధిలో 22 కళాశాలలు
- ఇప్పటివరకు 1.41 లక్షల మంది చేరిక

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26)లో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా మూడు విడతల డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ముగిసిన తర్వాత ఏకంగా 64 కళాశాలల్లో ఒక్క విద్యార్థీ చేరలేదు. వాటిల్లో 22 కళాశాలలు ఒక్క కాకతీయ వర్సిటీ పరిధిలోనే ఉండటం గమనార్హం. దోస్త్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 820 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలుండగా...వాటిల్లో జీరో ప్రవేశాలున్న కళాశాలలు దాదాపు 64(8%) ఉన్నాయి. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి సోమవారం వివరాలను వెల్లడించారు. మొత్తం 64 జీరో ప్రవేశాల కళాశాలల్లో 63 ప్రైవేటువి కాగా...ఒకటి శాతవాహన వర్సిటీ పరిధిలో ప్రభుత్వ కళాశాల. మూడు విడతల దోస్త్ ప్రవేశాలు ముగియగా 1,20,712 మంది ప్రవేశాలు పొందారు. ఇక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో 9,176 మంది, నాన్ దోస్త్ కళాశాలల్లో 11,702.. మొత్తం 1,41,590 మంది చేరారు.

### కళాశాలల వివరాలు..

| కళాశాలలు | సీట్లు | భర్తీ |
|---|---|---|
| దోస్త్-820 | 3,76,956 | 1,20,712 |
| నాన్‌దోస్త్-58 | 36,637 | 11,702 |
| గురుకులాలు-79 | 23,354 | 9,176 |
| మొత్తం- 957 | 4,36,947 | 1,41,590 |

### వర్సిటీల వారీగా...

| వర్సిటీ | జీరో కళాశాలలు | వాటిల్లో సీట్లు |
|---|---|---|
| కేయూ | 22 | 7380 |
| ఎంజీయూ | 14 | 4080 |
| ఓయూ | 13 | 4180 |
| తెలంగాణ | 8 | 2340 |
| పాలమూరు | 5 | 1620 |
| శాతవాహన | 2 | 660 |
| మొత్తం | 64 | 20,260 |

TUESDAY 8 JULY 2025 | THE HANS INDIA | HYDERABAD




# 90.83% qualify in TG ICET-2025

HANS NEWS SERVICE
HYDERABAD

MAHATMA Gandhi University (MGU) and the Telangana State Council of Higher Education (TGCHE) have announced the results for the Telangana Integrated Common Entrance Test (TG ICET–2025), with a total of 90.83 per cent of candidates qualified.

The results were announced by TGCHE Chairman, Prof V Balakista Reddy, TGCHE Vice-Chairmen I and II, and Professor Aluvala Ravi, the Convenor of TG ICET-2025, and senior officials on Monday. The online entrance test was conducted, from June 8 to June 9 by MGU, Nalgonda, under the supervision of TSCHE. The test is for admission into MBA and MCA programs for the academic year 2025–26 in the State of Telangana.

Out of a total of 71,746 candidates registered, 64,938 appeared for the examination, and 58,985 candidates qualified. This resulted in a total pass percentage of 90.83%. A gender-wise analysis of the results shows that out of the candidates who appeared for the test, 71746 were male, 34412 were female, and one identified as transgender. Of those who qualified, 27,998 were male, 30,986 were female, and one was a transgender person.

The minimum qualifying marks for ranking in TG ICET (excluding SC/ST candidates) are 25% of the aggregate marks. However, there are no minimum qualifying marks for candidates belonging to the Scheduled Castes (SC) and Scheduled Tribes (ST).

Qualified candidates can download their rank cards by visiting the website: https://icet.tgche.ac.in, Professor Ravi added.

ఈనాడు మంగళవారం జులై 8, 2025



పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షిస్తున్న భట్టి విక్రమార్క, రామకృష్ణారావు. చిత్రంలో శ్రీధర్, సందీప్‌కుమార్ సుల్తానియా, శ్రీదేవసేన, రమేశ్

# డిప్యూటీ సీఎం భట్టితో 'ఫతి' బృందం భేటీ

ఈనాడు, హైదరాబాద్: ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి) ప్రతినిధులు సోమవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సచివాలయంలో భేటీ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ అన్ని రకాల కళాశాలల యాజమాన్యాలు సమాఖ్యగా ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడానికి నిధులను సేకరించే ప్రత్యామ్నాయ మార్గాన్ని వివరిస్తూ సమాఖ్య ఛైర్మన్ అరోరా రమేశ్‌బాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేస్తామని ప్రభుత్వం చెప్పినట్లు సమాఖ్య తెలిపింది. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఫతి ప్రతినిధులు రవికుమార్, రవీందర్‌రెడ్డి, కొడాలి కృష్ణారావు, ప్రదీప్‌రెడ్డి, నాగయ్య చౌదరి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్-2025లో 1.43 లక్షల మంది ప్రవేశాలు

## ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ

## 64 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాలేదు!

## 9, 10 తేదీల్లో ఇంట్రాకాలేజెస్ ఆప్షన్లు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 957 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1,43,037 మంది చేరారు. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. శాతవాహన యూనివర్సిటీలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కూడా ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసినట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం (జులై 5) వరకు అవకాశం కల్పించగా .. గడువు కాస్త ముగిసింది. ఉస్మానియా వర్సిటీలో 1,95,397 సీట్లు ఉండగా.. 67,157 మంది చేరారు. కాకతీయ యూనివర్సిటీలో 1,07,080 సీట్లు ఉండగా 33,289 మంది చేరారు. శాతవాహన యూనివర్సిటీలో 38,220 సీట్లు ఉండగా.. 14,022 మంది చేరారు. పాలమూరు యూనివర్సిటీలో 34,220 సీట్లు ఉంటే వాటిలో 10,638 మంది చేరారు. తెలంగాణ యూనివర్సిటీ 33,110 సీట్లు అందుబాటులో ఉంటే 9959 మంది చేరారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 26,660 సీట్లు ఉండగా వాటిలో 6589 మంది చేరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 1850 సీట్లు ఉండగా అందులో 1255 మంది చేరారు. దోస్త్-2025లో మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేయగా.. ఈ నెల 9, 10 తేదీల్లో ఇంట్రా కాలేజెస్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఇంట్రా కాలేజెస్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 11న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# ఐ సెట్-2025 పరీక్షల్లో 90.83 శాతం అర్హత

## గత ఏడాది కంటే తగ్గిన ఉత్తీర్ణతా శాతం


**హైదరాబాద్, జులై 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2025 పరీక్షల్లో 90.83 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. గత ఏడాది కంటే అర్హత శాతం ఈ ఏడాది తగ్గింది. గత ఏడాది 91.92 శాతం మంది అర్హత సాధించగా.. ఈ ఏడాది 90.83 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఐ సెట్-2025 ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఐసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి పాల్గొన్నారు. ఐ సెట్-2025 పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకి 71,746 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో బాలురు 34,412 మంది ఉండగా.. బాలికలు 37,333 మంది ఉన్నారు .. ఒకరు ట్రాన్స్ జెండర్ ఉన్నారు. ఐ సెట్ పరీక్షలకి 90.51 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షను జూన్ 8, 9తేదీల్లో నిర్వహించారు. మూడు సెషన్‌లలో కలిపి 90.51 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జోన్లలో 93 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐ సెట్ ప్రాథమిక కీని జూన్ 21న విడుదల చేయగా.. అభ్యర్థుల నుంచి జూన్ 26 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. సోమవారం ఫలితాలను విడుదల చేయనున్నారు. పరీక్షలకి 34,412 మంది పురుషులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 30,868 మంది పరీక్షలకు హాజరయ్యారు.

మంగళవారం 8 జులై 2025 నవతెలంగాణ

# డిగ్రీ కాలేజీలు వెలవెల..

- ఇప్పటి వరకు 1.41 లక్షల మంది ప్రవేశం
- డిగ్రీ కాలేజీల్లో మిగిలిన సీట్లు 2.95 లక్షలు
- 64 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు

## చేరేందుకు ఆసక్తి చూపని విద్యార్థులు




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తిని కనబరచడం లేదు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో చేరడానికే ఇష్టపడుతున్నారు. దీంతో డిగ్రీ కాలేజీలు వెలవెలబోతున్నాయి. 2025-26 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 957 డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిలో 4,36,947 సీట్లున్నాయి. ఇప్పటి వరకు కేవలం 1,41,590 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. అంటే 32.40 శాతం సీట్లలో విద్యార్థులు చేరారు. డిగ్రీ కాలేజీల్లో ఇంకా 2,95,357 (67.60 శాతం) సీట్లు మిగిలాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పరిధిలో 820 కాలేజీలున్నాయి. వాటిలో 3,76,596 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దోస్త్ మూడో విడత ప్రవేశాలు పూర్తయ్యే నాటికి 1,20,712 సీట్లు భర్తీ అయ్యాయి. అంటే 32.02 శాతం సీట్లలో మాత్రమే విద్యార్థులు చేరారు. ఇంకా 2,56,244 (67.98 శాతం) సీట్లు మిగిలే ఉన్నాయి. ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైనా డిగ్రీ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. అయితే ఎప్‌సెట్ ఇంజినీరింగ్, బైపీసీ విద్యార్థులకు ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు పూర్తయ్యాక సీట్లు రాని విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరే అవకాశమున్నది. అప్పుడు ప్రవేశాల సంఖ్య కొంత మేరకు పెరగనుంది. రాష్ట్రంలో ఒక ప్రభుత్వ, 63 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 64 డిగ్రీ కాలేజీల్లో ఇప్పటి వరకు ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఆ కాలేజీల్లో 20,260 సీట్లున్నాయి. అత్యధికంగా కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) పరిధిలో 22 కాలేజీలు ఉంటే, అత్యల్పంగా శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ) పరిధిలో కేవలం మూడు కాలేజీలే ఉన్నాయి.

### డిగ్రీ గురుకులాలకూ ఆదరణ కరువు

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న డిగ్రీ గురుకుల కాలేజీలకు మంచి గుర్తింపు ఉన్నది. అయితే వాటిలోనూ చేరడానికి విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపడం లేదు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలు 28, గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీలు 22, బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు 29 కలిపి మొత్తం 79 కాలేజీల్లో 23,354 సీట్లున్నాయి. ఇప్పటి వరకు 9,176 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందారు. అంటే 39.29 శాతం మంది చేరారు. డిగ్రీ గురుకుల కాలేజీల్లో ఇంకా 14,178 (60.71 శాతం) సీట్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కాలేజీలతోపాటు గురుకుల డిగ్రీ కాలేజీలకూ ఆదరణ కరువైందని ఈ గణాంకాలను బట్టి తెలుస్తున్నది.

### దోస్త్ పరిధిలో లేని కాలేజీల్లోనూ చేరడం లేదు

రాష్ట్రంలో దోస్త్ పరిధిలో లేకుండా కోర్టు ఆదేశాలతో 58 కాలేజీలు నడుస్తున్నాయి. అయితే వాటిలో నాణ్యమైన విద్య అందుతుందనీ, ఎక్కువ మంది విద్యార్థులు చేరతారన్న అభిప్రాయమున్నది. కానీ ఆ కాలేజీ పరిస్థితి కూడా అధ్వాన్నంగా మారింది. 58 కాలేజీల్లో 36,637 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 11,702 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అంటే 31.94 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 24,935 (68.06 శాతం) సీట్లు ఖాళీగా ఉన్నాయి.

### డిగ్రీలో బీకాం కోర్సుకే డిమాండ్

ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) కోర్సుకు, డిగ్రీలో బీకాం కోర్సుకు డిమాండ్ ఉన్నది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో డిగ్రీలో 1,41,590 మంది ప్రవేశాలు పొందారు. బీకాం కోర్సులో 1,51,839 సీట్లుంటే, 54,771 (36.07 శాతం) మంది విద్యార్థులు చేరారు. ఆ తర్వాత బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సులో 27,059 మంది చేరారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్ కోర్సులో 25,130 మంది ప్రవేశం పొందారు. బీఏలో 19,104 మంది చేరారు. బీబీఏలో 11,462 మంది, బీసీఏలో 3,893 మంది, డిప్లొమా కోర్సుల్లో 87 మంది, బీబీఎంలో 68 మంది, బీఎస్‌డబ్ల్యూలో 16 మంది చొప్పున ప్రవేశం పొందారు. అయిప బీ ఒకేషనల్ కోర్సులో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు.

### డిగ్రీ ప్రవేశాలు పెరిగేలా చూస్తాం : బాలకిష్టారెడ్డి

డిగ్రీ ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యే విధంగా చూస్తామన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో డిగ్రీ సిలబస్‌ను మార్చామని అన్నారు. క్రెడిట్ల విధానంలోనూ మార్పులు తెచ్చామని వివరించారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను అమలు చేస్తామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రవేశాలతోపాటు పరీక్షలను సకాలంలో నిర్వహిస్తామని చెప్పారు.

నవతెలంగాణ

మంగళవారం | జులై 08, 2025

# ఇంజినీరింగ్ ఫీజులపై సీఎస్ నేతృత్వంలో కమిటీ

## కాలేజీ యాజమాన్యాలతో ఉప ముఖ్యమంత్రి భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించనున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఎఫ్ఏటీహెచ్ఐ) ప్రతినిధులు భట్టి విక్రమార్కతో సమావేశాన్ని నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి ప్రత్యామ్నాయ ప్రణాళికతో నిధులను సమకూర్చుకునే విధానంపై కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏటీహెచ్ఐ చైర్మెన్ రమేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల కాలేజీ యాజమాన్యాలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రతిభ ఉన్న విద్యార్థులతోపాటు అధ్యాపకులు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లడం వల్ల తెలంగాణకు కలిగే నష్టం గురించి వివరించారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిబంధనలను సరిగ్గా అమలు చేయలేదని అన్నారు. యాజమాన్యాలను పక్షపాత ధోరణితో చూసిందని ఆరోపించారు. కొన్ని యాజమాన్యాల ప్రతినిధులు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఏండ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందన్నారు. దీంతో చాలా కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూసే పరిస్థితికి వచ్చాయని వివరించారు. కావాలనే ఫీజులను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. కాలేజీలకు టోకెన్లు ఇచ్చిన రూ.1,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023-24 విద్యాసంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మూడు నెలల్లోగా చెల్లించాలని సూచించారు. గత విద్యాసంవత్సరంలోని ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆర్నెల్లలోగా విడుదల చేయాలని చెప్పారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్త నిబంధనలను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 30 నాటికి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. డిసెంబర్ 31 నాటికి మొదటి క్వార్టర్, మార్చి 31 నాటికి రెండో క్వార్టర్, జూన్ 30 నాటికి మూడో క్వార్టర్, సెప్టెంబర్ 30 నాటికి చివరి క్వార్టర్ నిధులను విడుదల చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేయాలని కోరారు. కొత్త ఫీజు రీయింబర్స్‌మెంట్ కొత్త విధానాన్ని రూపొందించాలని వివరించారు. సీడ్ ఫండ్ రూ.1,500 కోట్లు కేటయించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.300 కోట్లు వస్తాయని చెప్పారు. వ్యాపార సంస్థలపై విధించిన సెస్ ద్వారా రూ.375 కోట్లు వస్తాయని వివరించారు. విద్యాసంస్థలు కార్పస్ ఫండ్ కోసం రూ.389 కోట్లు ఇవ్వాలని అన్నారు. హాస్టళ్ల లీగలైజేషన్, కార్పస్ ఫండర్ డిపాజిట్ కోసం 50 కోట్లు ఇలా వివిధ పేర్లతో నిధులను సేకరించాలని కోరారు. ఈ విధానాన్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం ఉండబోదని స్పష్టం చేశారు. ఈ అంశాలను పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు ప్రదీప్‌రెడ్డి, కొడాలి కృష్ణారావు, నాగయ్య చౌదరి, రవి కెఎస్, రవీందర్‌రెడ్డి, కె రాందాస్, పి రమేష్‌బాబు, పరమేశ్వర్‌రెడ్డి, సునీత భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
మంగళవారం 8, జులై 2025




## ఐసెట్‌లో 58,985 మంది ఉత్తీర్ణత

### ఫలితాలు విడుదల చేసిన చైర్మన్ బాలకిష్టారెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఐసెట్‌కు 71746 మంది దరఖాస్తు చేసుకోగా, 64938 మంది హాజరయ్యారు. అందులో 58985 మంది(90.83) అర్హత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో 27998 మంది అబ్బాయిలు ఉండగా, 30986 మంది అమ్మాయిలు ఉన్నారు. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి టిజి ఐసెట్ 2025 ఫలితాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ అల్తాఫ్ హుస్సేన్, ఐసెట్ కన్వీనర్ అలువాల రవి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, విజయవంతంగా ఐసెట్ పరీక్షలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈసారి ఎలాంటి ఇబ్బందులు అన్ని ప్రవేశ పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ విసి అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, తమ యూనివర్సిటీలో లా, బి.ఇడి, ఫార్మసీ, బిపిఇడి, ఎంపిఇడి కోర్సులు ప్రారంభించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రభుత్వం ఆమోదిస్తే ఈ కోర్సులను ప్రారంభిస్తామని అన్నారు.

# బీకాంకు పెరిగిన క్రేజ్

### అత్యధికంగా కామర్స్‌లోనే ప్రవేశాలు

### సంప్రదాయ కోర్సులకే విద్యార్థుల మొగ్గు

### కొత్త కోర్సులపై విముఖత



మనతెలంగాణ/హైదరాబాద్ : బ్యాచ్‌లర్ ఆఫ్ కామర్స్ (బి.కాం) డిగ్రీకి క్రేజ్ పెరుగుతోంది. డిగ్రీలో చేరే విద్యార్థులు ఎక్కువగా బి.కాం కోర్సులో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. బ్యాంకింగ్ రంగం, ఛార్టర్డ్ అకౌంటెంట్‌తో పాటు వివిధ ఫైనాన్స్ సంస్థలు, కంపెనీలలో కామర్స్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరగడంతో బి.కాంలో చేరేందుకు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. దోస్త్ ద్వారా సీట్లు కేటాయించిన వారిలో 141590 మంది విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందగా, అందులో అత్యధికంగా 54,771 సీట్లు కేవలం బి.కాం కోర్సుల్లోనే ప్రవేశాలు పొందారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యూనివర్సిటీలు బిబిఎ, బిబిఎం, బిసిఎ, బిఎస్‌డబ్ల్యూ వంటి కొత్త డిగ్రీలు అందుబాటులోకి తీసుకువచ్చినా విద్యార్థులు మాత్రం సంప్రదాయ కోర్సులకే మొగ్గు చూపుతున్నారు. డిగ్రీలో బి.కాం తర్వాత బిఎస్‌సీ పట్ల విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈసారి బిఎస్‌సి లైఫ్ సైన్సెస్‌లో మొత్తం 25,130 మంది చేరగా, బిఎస్‌సి ఫిజికల్ సైన్స్‌లో 27,059 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.

### బిఏకు తగ్గని క్రేజ్

బ్యాచ్‌లర్ ఆఫ్ ఆర్ట్స్(బి.ఎ) డిగ్రీకి క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. బి.ఎ చదవడం వల్ల పెద్దగా ఉద్యోగ, ఉపాధి లభించడం లేదని భావించిన విద్యార్థులు కొన్ని సంవత్సరాలుగా ఆ డిగ్రీని జోలికి వెళ్లలేదు. డిగ్రీలో చేరే విద్యార్థులు కూడా ఎక్కువగా బిఎస్‌సి, బి.కాం కోర్సులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. అయితే సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 వంటి పోటీ పరీక్షలలో ఆర్ట్స్ సబ్జెక్ట్‌లు చదివిన అభ్యర్థులే ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. మిగతా సబ్జెక్టులు చదివిన అభ్యర్థులు పోటీ పరీక్షలు రాసినా చరిత్ర, పౌర శాస్త్రం, అర్థ శాస్త్రం వంటి సబ్జెక్టులలో నైపుణ్యాన్ని సాధించడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది. దాంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలనుకున్న విద్యార్థులు ఎక్కువగా బి.ఎ డిగ్రీకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విద్యాసంవత్సరంలో బి.ఎ కోర్సులో 19,104 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. బిబిఎలో 11,462 మంది ప్రవేశాలు పొందారు. వర్సిటీలు బి బిఎ, బిబిఎం, బిసిఎ, బిఎస్‌డబ్ల్యూ వంటి కొత్త డిగ్రీలు అందుబాటులోకి తీసుకువచ్చినా,ఈ కోర్సుల పట్ల విద్యార్థులు అంతగా ఆసక్తి కనబరచడం లేదు.

### డిగ్రీలో 1,43,037 మంది విద్యార్థుల చేరిక

రాష్ట్రంలో దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహించే డిగ్రీ కోర్సుల్లో మొత్తం 4,36,927 సీట్లు అందుబాటులో ఉండగా, 1,43,037 మంది ప్రవేశాలు పొందారు. అందులో ఉస్మానియావర్సిటీ పరిధిలో అత్యధికంగా 67,157 అడ్మిషన్లు నమోదు కాగా, కాకతీయ వర్సిటీ పరిధిలో 33,289, శాతవాహన వర్సిటీ పరిధిలో 14,022, పాలమూరు వర్సిటీ పరిధిలో 10,638, తెలంగాణ వర్సిటీ పరిధిలో 9959, ఎంజీవర్సిటీ పరిధిలో 6589, చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో 1255 సాంకేతిక విద్యా మండలి పరిధిలోని కోర్సుల్లో 91 మంది, జెఎన్‌టియులో 30 మంది, నిథమ్‌లో ఏడురుగు విద్యార్థులు చేరారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 8 జూలై 2025

### రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలంటూ

# సీఎం ఇంటి ముట్టడికి పీడీఎస్‌యూ యత్నం

బంజారాహిల్స్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల రూ. 2,200 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని సోమవారం ముట్టడించేందుకు పీడీఎస్‌యూ నాయకులు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పీడీయస్‌యూ జాతీయ అధ్యక్షుడు మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పోడవంగి నాగరాజు మాట్లాడుతూ పాలిసెట్ కౌన్సెలింగ్ పూర్తి అయినప్పటికీ, ఇంకా ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలుగా ఉండటం వల్ల



సీఎం నివాసముట్టడికి యత్నించిన పీడీఎస్‌యూ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

సీటు కేటాయించే ప్రక్రియ ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్ పాల్గొన్నారు.

### డిప్యూటీ సీఎంతో ప్రైవేటు కాలేజీ

# యాజమాన్యాల భేటీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు ప్రత్యామ్నాయాలపై చర్చ..
- కొత్తగా ఎస్బీఐ ఎడ్యుకేషన్ ఎపెక్స్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాద్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సర్కారు ముందు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు కొత్త ప్రతిపాదన ఉంచాయి. ప్రతి ఏటా దాదాపు రూ.2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో.. కొత్తగా ఎస్బీఐ ఎడ్యుకేషన్ ఎపెక్స్ బ్యాంక్ ఏర్పాటు చేసి, దీని ద్వారా ఉన్నత విద్యాసంస్థల ఆర్థిక లావాదేవీలన్నీ నిర్వహించాలని కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు కోరారు. సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఎన్. రమేశ్‌బాబు మాట్లాడుతూ ఆ బ్యాంకు నిధుల వడ్డీలతోనే చెల్లించవచ్చన్నారు. తమ ప్రతిపాదనపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని, సీఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు తెలిపాయి. ఆ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని వెల్లడించాయి.




ఐసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తదితరులు

# ఐసెట్‌లో 58,985 మంది ఉత్తీర్ణత

హైదరాబాద్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు వెలువడ్డాయి. సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, ఐసెట్ కన్వీనర్ అలువాల రవి ఫలితాలను విడుదల చేశారు. జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 64,938 మంది హాజరుకాగా 58,985(90.83%) మంది ఉత్తీర్ణత సాధించారు. అబ్బాయిల్లో 90.7%, అమ్మాయిల్లో 90.95% ఉత్తీర్ణత నమోదైంది.

### ఎప్‌సెట్‌లో 85,695 మంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి

ఇంజనీరింగ్ ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. గత నెల 28 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం కాగా ధ్రువీకరణ పత్రాల పరిశీలన మంగళవారంతో ముగియనుంది. సోమవారం వరకు 97,533 మంది ధ్రువపత్రాల పరిశీలన కోసం దరఖాస్తు చేసుకోగా 85,695 మంది పరిశీలన పూర్తయింది.

మంగళవారం । 8 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

## డిగ్రీతో 'దోస్త్' అంతంతే



డిగ్రీ కోర్సుల్లో చేరేవారి సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటోంది. రాష్ట్రంలో 957 డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉంటే, 3 విడతల దోస్త్ కౌన్సెలింగ్ తర్వాత చేరిన వారి సంఖ్య 1,41,590 మాత్రమే. కనీసం సగంమంది కూడా చేరలేదు.

- వివరాలు 3లో▶

# డిగ్రీతో 'దోస్త్' అంతంతే

- డిగ్రీ కోర్సుల్లో ఉన్న సీట్లు 4.6 లక్షలు... ఇప్పటి వరకు 1.41 లక్షలే భర్తీ
- మూడు విడతల కౌన్సెలింగ్ పూర్తి
- ఏటా 2.20 లక్షలు దాటని వైనం
- బీకాం, బీఎస్సీ ఓకే.. సంప్రదాయ కోర్సులకు అంతంతే
- దోస్త్ ప్రవేశాల డేటా విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో చేరేవారి సంఖ్య అంతంతమాత్రంగానే ఉంటోంది. రాష్ట్రంలో 957 డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉంటే, మూడు విడతల దోస్త్ కౌన్సెలింగ్ తర్వాత కూడా చేరిన వారి సంఖ్య 1,41,590 మాత్రమే. కనీసం సగంమంది కూడా చేరలేదు. ఇప్పటి వరకూ దోస్త్‌లో చేరిన విద్యార్థుల సంఖ్యను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సోమవారం మీడియాకు విడుదల చేశారు. ఏటా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అన్ని దశల కౌన్సెలింగ్ పూర్తయ్యేనాటికి 2.20 లక్షల మంది మాత్రమే చేరుతున్నారు. ప్రైవేట్ కాలేజీల్లో చేరేవారి సంఖ్య 37 శాతం మించడం లేదు. గ్రామీణ ప్రాంతాల కాలేజీల్లో అతి తక్కువ మంది చేరుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్ జిల్లాల్లో ఉన్న కాలేజీల్లో కొంతమేర సీట్లు భర్తీ అవుతున్నాయి. డిగ్రీ చదివే విద్యార్థులు పార్ట్ టైం పనిచేసుకునేందుకు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అవకాశాలుంటున్నాయి. దీంతోపాటు డిగ్రీ తర్వాత ఉపాధి పొందే స్కిల్ కోర్సులు నేర్చుకునేందుకు రాజధాని వేదికగా మారింది.

### బీకాం వైపే విద్యార్థుల చూపు

ఇప్పటి వరకూ దోస్త్ ద్వారా ఎక్కువ మంది బీకాం కోర్సులోనే చేరారు. 1,41,590 మంది వివిధ కోర్సుల్లో చేరితే, ఇందులో అత్యధికంగా బీకాంలో 54,771 మంది చేరారు. ఆ తర్వాత బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 27,059 మంది చేరారు. బీఏ కోర్సులో 60,414 సీట్లు ఉంటే, చేరిన విద్యార్థులు 19,104 మాత్రమే. ఇటీవల కాలంలో బీబీఏ కోర్సుకు కొంత ఆదరణ పెరిగింది. ఈ కోర్సులో 11,462 మంది చేరారు. సంప్రదాయ డిగ్రీ కోర్సులతోపాటు కంప్యూటర్ కాంబినేషన్ ఉన్న కోర్సులకు మాత్రం విద్యార్థులు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు.



### ఈ పరిస్థితికి కారణమేంటి?

దశాబ్దాల క్రితం సంప్రదాయ డిగ్రీ కోర్సులే ఎక్కువ. దీనిని దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కాలేజీలు, సీట్ల సంఖ్య పెంచుకుంటూ వస్తున్నారు. అయితే, మార్కెట్‌లో వస్తున్న మార్పులను మాత్రం ఉన్నత విద్యామండలి గుర్తించడం లేదు. కోర్సుల ఆడిట్ చేపడితే ఏయే కోర్సులు అవసరమనేది అర్థమవుతుంది. డిగ్రీ తర్వాత ఉపాధి పొందాలన్నా నైపుణ్యం ముఖ్యం. ఆ దిశగా కోర్సుల సిలబస్ తీర్చిదిద్దుతామని మండలి అనేక ప్రయత్నాలు చేసింది. ఇది పెద్దగా ముందుకు పోలేదు. కొన్నేళ్లుగా డిగ్రీలో 2.20 లక్షల మందికి మించి చేరడం లేదు. అలాంటప్పుడు 4.60 లక్షల సీట్లు ఎందుకు? ఏ కోర్సులు అవసరం లేదు? అనే దిశగా ఉన్నతవిద్య విభాగం ఆలోచించడం లేదు.

### రీ డిజైన్ చేస్తాం



కాలానుగుణంగా విద్యావ్యవస్థలోనూ మార్పులు వస్తున్నాయి. డిగ్రీ చదివిన ప్రతీ విద్యార్థి నైపుణ్యంతో ఉపాధి పొందాల్సిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తు ఇప్పటి వరకూ ఈ దిశగా జరిగిన కసరత్తు తక్కువే. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ కోర్సులు, వాటిల్లో అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకొచ్చే దిశగా ఉన్నత విద్యామండలి ప్రయత్నించాలనే లక్ష్యంతో ఉంది.

– ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

### ఆదరణలేని కోర్సులతో ఉపయోగం ఏమిటి?



చాలా కోర్సులకు దశాబ్ద కాలంగా ఆదరణ తగ్గింది. కొన్ని కాలేజీల్లో కొన్ని కోర్సుల్లో ఐదారుగురు కూడా చేరే పరిస్థితి ఏర్పడింది. బీకాం, బీఎస్సీ, లైఫ్‌సైన్స్ కోర్సులకు డిమాండ్ పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కోర్సులపై ఉన్నత స్థాయిలో సమీక్ష జరగాలి. అవసరం లేని కోర్సులు తగ్గించాలి. డిమాండ్ ఉన్నవి పెంచాలి. అప్పుడే సమతుల్యత సాధ్యం.

– వేదుల శాంతి,
కేశవ మెమోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్

మంగళవారం । 8 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఐసెట్‌లో 58,985 మందికి అర్హత

- మొదటిస్థానంలో ఆదిలాబాద్.. చివరి స్థానంలో కరీంనగర్
- ఫలితాలు విడుదల చేసిన మండలి చైర్మన్

సాక్షి, హైదరాబాద్ : రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ ఐసెట్-2005)లో 58,985 మంది అర్హత సాధించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ఐసెట్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లా 96.04 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటిస్థానంలో నిలిచింది. కరీంనగర్ జిల్లా 87.04 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఐసెట్ మొదటి ర్యాంకు విజయవాడకు చెందిన ఆర్ల క్రాంతికుమార్‌కు వచ్చింది. 71,746 మంది దరఖాస్తు చేసుకోగా, 64,938 మంది పరీక్ష రాశారు. వీరిలో 58,985 (90.83 శాతం) అర్హత సాధించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే.మహమ్మూద్, మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.

టాపర్లు వీరే...

| పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| ఆర్ల క్రాంతి కుమార్ | విజయవాడ (ఏపీ) | 179 |
| వంగవర్ సాయికృష్ణ | కామారెడ్డి | 155 |
| కోటగిరి కౌశిక్ | మహబూబాబాద్ | 154 |
| టీవీఎస్ కృష్ణవర్ధన్ | హైదరాబాద్ | 153 |
| ఇ. వైష్ణవి | హైదరాబాద్ | 152 |

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రత్యామ్నాయ నిధి

## ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఎఫ్ఏటీహెచ్ఐ ప్రతినిధుల వినతి

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుకు ప్రత్యామ్నాయ నిధిని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఎఫ్ఏటీహెచ్ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గత వార్షిక సంవత్సరం వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పరిశీలిస్తే దాదాపు రూ.7,500 కోట్లు ఉన్నాయని, ఈ ఏడాది నిధిని కలిపితే రూ. 10 వేల కోట్లకు బకాయిలు పెరుగుతాయని తెలిపింది. ఈ మొత్తాన్ని ఒకేసారి విడుదల చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలంది. ఈమేరకు సోమవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఎఫ్ఏటీహెచ్ఐ ప్రతినిధులు రమేశ్ అరోరా, కేఎస్ రవి, రవీందర్‌రెడ్డి, కె.రాందాస్, పి.రమేశ్‌బాబు, పరమేశ్వర్‌రెడ్డి, సునీతా భూపాల్‌రెడ్డి, సునీల్ కుమార్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎస్ కె.రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సీనియర్ అధికారులు యోగితారాణా, దేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం | హైదరాబాద్
08.07.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# డిగ్రీపై నో ఇంట్రెస్ట్

## సీట్లు 4.36 లక్షలు.. చేరింది 1.41లక్షలే


- ముగిసిన దోస్త్ మూడో ఫేజ్ అడ్మిషన్ల ప్రక్రియ
- 64 కాలేజీల్లో ఒక్క స్టూడెంట్ చేరలే
- బీకామ్ లో అత్యధికంగా 54 వేల అడ్మిషన్లు

| గత ఐదేండ్లలో డిగ్రీలో అడ్మిషన్లు ఇలా.. | |
|---|---|
| 2021-22 | 2,55,132 |
| 2022-23 | 2,12,818 |
| 2023-24 | 2,05,495 |
| 2024-25 | 1,96,442 |
| 2025-26 | 1,41,590 |

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలో డిగ్రీ చదువులపై ఆసక్తి క్రమంగా తగ్గుతున్నది. ఒకప్పుడు వెలుగు వెలిగిన డిగ్రీ కాలేజీలు, ప్రస్తుతం విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ చాలా కాలేజీల్లో సగం సీట్లు నిండక పోగా, 64 కాలేజీల్లో ఒక్కరు కూడా చేరలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 957 డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 4 లక్షల36 వేల 947 సీట్లున్నాయి. 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాల కోసం మూడు విడుతల దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. దోస్త్ ఇంట్రా కాలేజీ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్ల షెడ్యూల్ కూడా వచ్చింది. దోస్త్, నాన్ దోస్త్ కాలేజీలతో పాటు గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఇప్పటివరకు కేవలం 1,41,590 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. దీంతో ఇంకో మూడు లక్షల వరకూ సీట్లు ఖాళీగా మిగిలి పోయాయి. ఈ లెక్కలు చూస్తుంటే, డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని స్పష్టమవుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో 2,55,132 మంది డిగ్రీలో చేరితే, ప్రస్తుతం ఈ సంఖ్య 1.41 లక్షలకు పడిపోయింది.

మిగతా 2లో



(మొదటి పేజీ తరువాయి)

అప్పటి నుంచి డిగ్రీలో అడ్మిషన్లు క్రమంగా తగ్గుతున్నాయి. ఈ సారి దోస్త్ పరిధిలోని 820 కాలేజీల్లో 3,76,956 సీట్లుండగా.. 1,20,712 మంది స్టూడెంట్లు చేరారు. 79 ఎస్సీ, ఎస్టీ, బీసీ డిగ్రీ గురుకులాల్లో 23,354 సీట్లుంటే 9,176 మాత్రమే భర్తీ అయ్యాయి. మరోపక్క నాన్ దోస్త్ కాలేజీలు 58 ఉంటే.. 36,637 సీట్లకు గానూ 11,702 సీట్లు భర్తీ అయ్యాయి.

**64 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు**

డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపించకపోవడంతో.. అడ్మిషన్లు లేక కాలేజీలు మూతపడుతున్నాయి. ఆరు వర్సిటీల పరిధిలోని 64 కాలేజీల్లో ఒక్కరూ చేరలేదు. ఇందులో 33 ప్రైవేటు కాలేజీలు కాగా, శాతవాహన వర్సిటీలో పరిధిలో ఒక సర్కారు కాలేజీ ఉంది. వీటి పరిధిలో 20,260 సీట్లున్నాయి. జీరో అడ్మిషన్లున్న కాలేజీలు కేయూలో 22, ఎంజీయూ పరిధిలో 14, ఓయూ పరిధిలో 13, టీయూ పరిధిలో 8, పీయూ పరిధిలో ఐదు, శాతవాహన పరిధిలో రెండు ఉన్నాయి.

**పది కోర్సుల్లో అడ్మిషన్లు**

డిగ్రీలో పది కోర్సుల్లో అడ్మిషన్లు నడుస్తున్నాయి. దీంట్లో అత్యధికంగా బీకామ్ లో 54,771 మంది, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ లో 27,059, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 25,130, బీఏలో 19,104, బీబీఎంలో 11,462, బీసీఏలో 3,893, డిప్లొమా కోర్సులో 87, బీబీఎంలో 68 మంది చేరారు.

**ఇంజనీరింగ్ వైపు ఆసక్తి**

**ప్రస్తుతం ఇంజనీరింగ్, మెడిసిన్ఇతర వృత్తివిద్యా కోర్సుల క్రేజ్ నడుస్తున్నది. కొంతకాలంగా ఆయా కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. ఏటా సుమారు నాలుగు లక్షల మంది ఇంటర్ పాసై బయటకు వస్తున్నారు. వారిలో గతేడాది వరకు సుమారు రెండు లక్షల మంది దాకా డిగ్రీలో చేరగా, సర్కారు నిర్వహించే ఎప్ సెట్ ద్వారా లక్ష మందికి పైగా ఇంజనీరింగ్ లో చేరుతున్నారు. ప్రైవేటు వర్సిటీలు, డీమ్డ్ వర్సిటీల్లో సుమారు 20వేల మంది వరకూ అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఎంబీబీఎస్, డెంటల్, డీఫార్మసీ, బీఫార్మసీ కోర్సుల్లో మరో 12వేల నుంచి 15వేల మంది వరకూ చేరుతున్నారు. కాగా, ఇంజనీరింగ్ లో 2022లో 82వేల మంది చేరగా, 2023లో 90వేల మంది, 2024లో 1.07 లక్షల మంది చేరారు. ఈ క్రమంలో డిగ్రీలో అడ్మిషన్లు తగ్గుతున్నాయి.**

మంగళవారం | హైదరాబాద్
08.07.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు


సెక్రటేరియెట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## టోకెన్లు జారీచేసిన రూ.1,500 కోట్ల

# ఫీజు బకాయిలు ఇవ్వండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌మెంట్ల వినతి
- 'ట్రస్ట్ బ్యాంక్' ప్రపోజల్స్‌పై కమిటీ వేసిన సర్కార్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ప్రైవేట్ ప్రొఫెషనల్, నాన్‌ప్రొఫెషనల్ కాలేజీలకు సంబంధించి టోకెన్లు జారీ చేసిన రూ.1500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫాతి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం సెక్రటేరియెట్‌లో ఫీజుల బకాయిలపై ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌మెంట్లు, అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాలుగేండ్ల నుంచి సుమారు రూ.8 వేల కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఫాతి చైర్మన్ డాక్టర్ అరోరా రమేశ్ తెలిపారు. వాటిని వాయిదాల పద్ధతిలో చెల్లించి, కాలేజీలను కాపాడాలని కోరారు. ఈ క్రమంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇష్యూ లేకుండా రాష్ట్రంలో ఆర్బీఐ గైడ్‌లైన్ ప్రకారం 'ట్రస్ట్ బ్యాంక్ సిస్టమ్' ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూ.1,500 కోట్లతో సీడ్ ఫండ్ ఇచ్చి, ఇతర సంస్థలకు సంబంధించి అన్నింటినీ దాని ద్వారానే ట్రాన్సాక్షన్స్ అయ్యేలా చూడాలని, తద్వారా ప్రభుత్వానికి బ్యాంకు వడ్డీ ద్వారా వచ్చే మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు పలు స్కీములకు ఉపయోగపడుతుందన్నారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఫాతి ప్రతినిధులు ఇచ్చారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ట్రస్ట్ బ్యాంక్ సిస్టమ్‌పై స్టడీ చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలో కమిటీ వేయనున్నట్టు వారికి తెలిపారు. వారంలో రిపోర్టు ఇవ్వనున్నారని, దాని ఆధారంగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారని ఫాతి ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, 'ఫాతి' నాయకులు కేఎస్ రవి కుమార్, కొడాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## టీజీ ఐసెట్‌లో 90 శాతం క్వాలిఫై

- ఆగస్టులో కౌన్సెలింగ్ నిర్వహణ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఐసెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. దీంట్లో 90.83% మంది క్వాలిఫై అయ్యారు. సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫీసులో కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ ఐసెట్ రిజల్ట్ ను విడుదల చేశారు. గత నెల 8,9 తేదీల్లో ఐసెట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ పరీక్షకు 71,746 మంది రిజిస్టర్ చేసుకోగా.. 64,938 మంది పరీక్షకు అటెండ్ అయ్యారు. వీరిలో 58,985 మంది క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలు 30,868 మంది పరీక్ష రాస్తే.. 27,998 మంది, అమ్మాయిలు 34,069 మందికి గాను 30,986 మంది అర్హత సాధించారు. ఫలితాలను https://icet.tgche.ac.inలో పెట్టినట్టు అధికారులు తెలిపారు. ఐసెట్ టాపర్‌గా ఏపీకి చెందిన ఏ.క్రాంతికుమార్ నిలవగా, కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వి.సాయికృష్ణ రెండోస్థానంలో నిలిచారు. ఏటా అక్టోబర్‌లో అడ్మిషన్లు నిర్వహించే వారని, కానీ ఈ ఏడాది ఆగస్టులోనే ఎంబీఏ, ఎంసీఏలో ప్రవేశాలు చేపడతామని టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ చైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, ఐసెట్ కన్వీనర్ రవి పాల్గొన్నారు.